

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 24, సెప్టెంబర్ 2025 పేజీలు - 8


# మీరే నా బలం, బలగం

## - నల్లగొండ కాంగ్రెస్ పార్టీకి అడ్డ
## - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్గొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : మీరే నా బలగం, బలం, నల్లగొండ కాంగ్రెస్ పార్టీకి అడ్డా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఏ సమయంలోనైనా తోడుగా నా వెన్నంటే ఉంటూ 30 ఏళ్లుగా నన్ను అక్కున చేర్చుకున్న, మీకు ఏమిచ్చినా మీ ఋణం తీర్చలేనిదన్నారు. మంగళవారం హైదరాబాద్ రోడ్ లోని ఎంఎన్ఆర్ గార్డెన్లో ముఖ్యనాయకుల సమావేశంలో భావోద్వేగానికి లోనయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ నియోజకవర్గ అభివృద్ధి,సంక్షేమ పథకాలు,పార్టీ బలో పేతం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.కాంగ్రెస్ పార్టీ పాద యాత్రలతో,ప్రజా చైతన్యం తో ఏర్పడిన ప్రభుత్వం తెలంగాణ తల్లి సోనియా గాంధీ,పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆలోచనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి నియోజకవర్గం అభివృద్ధిలో నిలుస్తుందన్నారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనం ఎగరడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.అభివృద్ధిలో నల్గొండ నియోజకవ ర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలు పుతానని, ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందజేస్తామన్నారు. రోడ్లను డబుల్ రోడ్లుగా మారుస్తానని, విద్య వైద్యం, మెరుగైన సదుపాయాల రూపకల్పన మరింత కృషి చేస్తానని చెప్పారు. పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యను అందించేందుకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సి స్కూల్ ప నులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. వచ్చే విద్యా సంవత్సరం అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గాన్ని నూతన టెక్నాలజీతో 2027 నాటికి పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీరు అందిస్తామన్నారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీలో లా, ఫార్మసీ కోర్ సులు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.కెనాల్ లైనింగ్ పనులు పూర్తి చేసి, చెరువులను నింపి రైతాంగాన్ని ఆదుకుంటామన్నారు. నల్లగొండలో అన్ని విధాలు గా మోడల్ సిటీగా మారుస్తానని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలలో గెలిచి, స్థానిక నాయకులు నా ద్వారా గిఫ్ట్ పొందాలని కోరారు. మీరు గెలుపు గిఫ్ట్ నాకు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నలగొండ పట్టణ అధ్యక్షుడు భూముల మోహన్ రెడ్డి, అనగాలు మండల పార్టీ అధ్యక్షుడు గడ్డం అనూప్ రెడ్డి, తిప్పర్తి మండల పార్టీ అధ్యక్షుడు, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, డిసి సిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, నర్సింగ్ శ్రీనివాస్, సైదులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

---

తెలంగాణ ఇంటి పార్టీకి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం షోకాస్ నోటీసులు జారీ

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో

వార్షిక ఆడిట్ అకౌంట్స్, ఎన్నికల ఖర్చులు సమర్పించని "తెలంగాణ ఇంటి పార్టీ"కి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం షోకాజ్ నోటీసులు జారీ- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. భారత రాజ్యాంగం ఆర్టికల్ 324 ప్రజాప్రతినిధ్య చట్టం- 1951, సెక్షన్ 29 -ఏ ప్రకారం వార్షిక ఆడిట్ అకౌంట్స్ ఎన్నికల ఖర్చుల లెక్కలను సకాలంలో సమర్పించనందుకుగాను "తెలంగాణ ఇంటి పార్టీ"ని రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి ఎందుకు తొలగించకూడదో తెలియజేయాలని కోరుతూ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఇలా త్రిపాటి ఒక ప్రకటనలో తెలిపారు. భారత రాజ్యాంగం ఆర్టికల్ 324 ప్రజాప్రతినిధ్య చట్టం 1951 సెక్షన్ 29-ఏ ప్రకారం ఎప్పటికప్పుడు పార్టీకి సంబంధించిన వార్షిక ఆడిట్ అకౌంట్స్‌తో పాటు, ఆయా ఎన్నికల సందర్భంగా ఖర్చుచేసిన ఎన్నికల వ్యయాన్ని ఎన్నికల కమిషన్‌కు ఎప్పటికప్పుడు సమర్పించాల్సి ఉంటుందని, అయితే "తెలంగాణ ఇంటి పార్టీ" 2021- 22, 2022-23, 2023 -24 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి వార్షిక ఆడిట్ అకౌంట్స్ ను నిర్దేశించిన సమయంలో సమర్పించలేదని, అలాగే అసెంబ్లీ ఎన్నికలు, లోక్‌సభ ఎన్నికల వ్యయానికి సంబంధించిన రిపోర్టులను కూడా నిర్దేశించిన సమయంలో సమర్పించలేదని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ఎన్నికల కమిషన్ భారత రాజ్యాంగంలోని 324 ఆర్టికల్ అలాగే ప్రజా ప్రతినిధ్య చట్టం- 1951, సెక్షన్ 29 -ఏ ప్రకారం "తెలంగాణ ఇంటి పార్టీ"ని రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల జాబితా నుండి ఎందుకు తొలగించకూడదో పూర్తి ఆధారాలతో రాతపూర్వకంగా అఫిడవిట్‌తో సహా, పార్టీ అధ్యక్షులు, లేదా జనరల్ సెక్రెటరీ ఎవరో ఒకరు తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి ఈనెల 29 లోగా సమర్పించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం షో కాజ్ నోటీసు జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు. ఇదే అంశంపై అక్టోబర్ 8న తెలంగాణ ఇంటి పార్టీ తన వాదనలు వినిపించేందుకు గాను ఒక అవకాశం ఇవ్వడం జరిగిందని, అట్టి హియరింగ్ కు పార్టీ అధ్యక్షుడు, లేదా జనరల్ సెక్రెటరీ, లేదా పార్టీకి సంబంధించిన పెద్ద తప్పనిసరిగా హాజరుకావాలని, ఒకవేళ షో కాజ్ నోటీస్‌కు ఎలాంటి ప్రత్యుత్తరం ఇవ్వకపోయినా, హియరింగ్‌కు ఎవరు హాజరు కాకపోయినా పార్టీ నుండి చెప్పుకోవాల్సిన చెప్పుకోవాల్సింది ఏమీ లేదని కమిషన్ భావించవలసి వస్తుందని ఆ షోకాజ్ నోటీసులో పేర్కొన్నట్లు కలెక్టర్ తెలిపారు.

---

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

- పట్టించిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం
- ముగ్గురు దొంగల అరెస్టు
- 66.50 లక్షల నగదు
- బైకు, మూడు సెల్ ఫోన్లు సుత్తి, స్క్రూడ్రైవర్ స్వాధీనం
- ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఐపీఎస్



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలోని ఈనెల 5న వైష్ణవి గ్రాండ్ హోటల్లో జరిగిన దొంగతనం కేసును ఛాలెంజ్‌గా తీసుకున్న పోలీసులు ముగ్గురు అంతర్ రాష్ట్ర దొంగల ముఠాను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పట్టుకున్నట్టు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు. మంగళవారం మిర్యాలగూడ డి.ఎస్.పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈ భారీ దొంగతనం కేసును ఛాలెంజ్‌గా తీసుకున్న జిల్లా పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి మిర్యాలగూడ సూర్యాపేట, జగ్గయ్యపేట, ఖమ్మం జిల్లాలో సీసీ కెమెరాలు పరిశీలించి ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాల్లో పర్యటించి సునిక్షిత పరిశోధన చేసి నేరాలకు పాల్పడిన దొంగల ముఠాను రాజస్థాన్, మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతములకు సంబంధించిన వారిగా గుర్తించారన్నారు. పోలీస్ బృందాలు దొంగల ముఠాపై నిఘా ఏర్పాటు చేసి దొంగతనం చేసిన డబ్బును ఆంధ్రప్రదేశ్‌లోని జగ్గయ్యపేటలో ఉంచారని, ఆ డబ్బులు మరల తీసుకోవడానికి వస్తున్నారని నమ్మదగిన సమాచారం మేరకు నిందితులు మహమ్మద్ రహీం ఖాన్, ఇక్బాల్ ఖాన్, లాలు ఖాన్‌లను అదుపులోకి తీసుకొని విచారించగా మేము రాజస్థాన్‌కు చెందిన వారిమని వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్‌లో దొంగతనానికి పాల్పడింది మేమే అని ఒప్పుకోన్నారు.వారి నుండి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు వారు తెలిపారు. ప్రధాన నిందితుడు మహమ్మద్ రహీంఖాన్ మిర్యాలగూడ పట్టణంలోని వివిధ ప్రాంతాలలో వైష్ణవి గ్రాండ్ రెస్టారెంట్ ముందు టీ స్టాల్ మాస్టర్‌గా పనిచేసే హోటల్‌కు సంబంధించిన లావాదేవీల యొక్క డబ్బులు ఉంచే చోటుని తెలుసుకొని పెద్ద మొత్తంలో డబ్బు దొంగలించాలని దురుద్దేశంతో పథకం ప్రకారం పాత నేరస్తులైన తన స్నేహితుల సహకారంతో విషయాన్ని తెలియజేసి చోరీ వ్యూహారచనలో భాగంగా హోండా పై ముగ్గురు కలిసి సెప్టెంబర్ ఐదున మిర్యాలగూడకు చేరుకొని అదే రోజు రాత్రి ఒంటిగంట సమయంలో ప్రజా సంచారం లేని సమయంలో దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. ఇట్టి కేసును చేదించడంలో ప్రతేక ప్రతిభ కనపరిచిన రాజశేఖర రాజు, ఎస్‌డిపిఓ మిర్యాలగూడ, జితేందర్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్ సిసిఎస్, నల్గొండ నాగభూషణ రావు, ఇన్స్‌పెక్టర్ మిర్యాలగూడ వన్ టౌన్, సతీష్ రెడ్డి, సర్కిల్ ఇన్స్‌పెక్టర్ హాలియా సర్కిల్ సోమ నర్సయ్య, ఇన్స్‌పెక్టర్ మిర్యాలగూడ టూ టౌన్, రంజీత్ రెడ్డి, ఇన్స్‌పెక్టర్ సిసిఎస్, విజయ్ కుమార్, సబ్- ఇన్స్‌పెక్టర్ సిసిఎస్, జి.విష్ణు వర్ధన గిరి,హెడ్ కానిస్టేబుల్, రామ్ ప్రసాద్, వహీద్ పాషా, వెంకట్, సాయి, విజయ్, ఫయాజ్, పుష్పగిరి, మహేష్, జునైద్, దస్తగిరి సిసిఎస్ కానిస్టేబుల్‌లను, నల్లగంతుల శ్రీను, గద్దల హుస్సేన్, పోలిసు కానిస్టేబుల్స్, మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులను జిల్లా ఎస్పీ, ప్రత్యేకంగా అభినందించి ప్రశంస పత్రంలను రివార్డ్‌ను ప్రకటించినారు.

# తెలంగాణ ఐకాన్ అవార్డును పొందిన కల్లెం ధనోజ



రామన్నపేట, మేజర్‌న్యూస్ : జాతీయ కళారత్న తెలంగాణ ఐకాన్ అవార్డును పట్టణ కేంద్రానికి చెందిన కల్లెం ధనోజ అందుకున్నారు. సోమవారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన వసుంధర వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ వారు నిర్వహించిన జాతీయ స్ఫూర్తి పురస్కార ప్రధాన ఉత్సవంలో భాగంగా రావి ఆకులపై వేసిన చిత్రాలకు గాను ధనోజను అవార్డు వరించింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు, ప్రముఖ కవి, విమర్శకుడు, అనువాదకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఈ అవార్డును ధనోజకు అందించారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు.

# కార్యకర్తకు ఆర్థిక సహాయం అందజేసిన బొక్క జైపాల్ రెడ్డి



బీబీనగర్, మేజర్‌న్యూస్ : మండలంలోని చిన్నరావులపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త యూత్ వింగ్ నాయకులు బండారి మల్లిఖార్జున్ అనారోగ్యం కారణంగా చికిత్స పొందడానికి బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బొక్క జైపాల్ రెడ్డి 15వేల రూపాయలు మంగళవారం బాధితునికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ప్రతీ కార్యకర్తకు ఆపదలో అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గోరుకంటి బాలచందర్,బీఆర్ఎస్వీ జిల్లా ప్రధాన కార్యదర్శి జక్కి నగేష్,గ్రామశాఖ అధ్యక్షులు బెజవాడ సతీష్,మాజీ ఉప సర్పంచ్ బానోతు నరేందర్,నాయకులు దొంతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,జక్కి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికుల అండాగా సహస్ర ఫౌండేషన్

## – సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివ ప్రసాద్




చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : మండల పరిధి పంతంగి గ్రామ పారిశుధ్య కార్మికులకు గ్రామ పంచాయతి కార్యలయం ఆవరణలో హోమియోవ్యాధి నివారణ ఔషదాలు సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివ ప్రసాద్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రతను కాపాడాలంటే పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీకాంత్ సిబ్బంది పాల్గొన్నారు.

# జీఎస్టీ సంస్కరణల పై అన్ని వర్గాల్లో ఆనందోత్సహం

## – భాజపా మాజీ జిల్లా కమిటీ ఉపాద్యక్షులు రమణగోని శంకరయ్య



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : జీఎస్టీ సంస్కరణలపై 2.0 సడలింపు అన్ని వర్గాల్లో ఆనందం వ్యక్తమౌతుందని భాజపా మాజీ జిల్లా కమిటీ ఉపాద్యక్షులు రమణగోని శంకరయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణలతో వివిధ వస్తువుల ధరలతో ప్రజల ఆదాయం, వ్యయం పెరగనున్నయని అన్నారు. దీనివల్ల ఉత్పత్తి రంగానికి, డిమాండ్ ఏర్పడి ఉపాధి అవకాశాలు మెరుగ వుతయాని తెలిపారు. సంస్కరణలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరుతుందని అన్నారు. నవ భారత నిర్మాణానికి జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయని అన్నారు. ప్రధాని మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామణ్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలపారు. ఒక్కో కుటుంబంలో రూ॥లు 12000 వరకు ఆదా కానుందని అన్నారు. వ్యాపార అనుకూలత, పారదర్శకమైన పరోక్షపన్ను వ్యవస్థకు జీఎస్టీ సంస్కరణలు దోహదం చేయనున్నాయని అన్నారు. దేశ ఆర్థిక విప్లవానికి జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయని అన్నారు. గతంలో అస్థవ్యస్థంగా ఉన్న పన్ను విధానాన్ని జీఎస్టీ ఏర్పాటు ద్వారా గాడిలో పెట్టారని అన్నారు. ఇప్పటి వరకు ఉన్న నాలుగు శ్లాబ్ లు రెండుకి తగ్గించడం శుభపరిణామం అన్నారు. వ్యవసాయ రంగంలో ముందడుగు పడనుందని తెలిపారు. మానవవనరుల తగ్గుతున్న పరిస్థితులల్లో యాంత్రికరణ వైపు వెళ్ళాసిన పరిస్థితి వస్తుందన్నారు. వ్యవసాయ యంత్రాలు పరికరాల ధరల తగ్గుదలతో అవి రైతుల పాలిటా వరంగా మారిందని అన్నారు. పేద మధ్యత రగతి అత్యవసరంగా భావించే వస్తువుల ధరలు తగ్గడం శుభపరిణామం అని కొనియాడారు.

# పలు చెరువులను పరిశీలించిన తెదేపా నాయకులు



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారి వర్షాల నేపథ్యంలో మండలంలోని దండు మల్కాపురం, కైతాపురం, లక్కారం చెరువులకు జలకల వచ్చిందని ప్రజలు సంతోషపరుస్తున్నారని నియోజకవర్గ తెదేపా మాజీ ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య అన్నారు. మండలంలోని దండుమల్కాపురం, కైతాపురం, లక్కారం చెరువులను తెదేపా నాయకులు మంగళవారం పరిశీలించి నాటి పంచాయతి రాజ్ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి సహకారంతో లక్కారం కాలువ నిర్మాణం, మల్కాపురం తెప్పల చెరువు నుండి శేష రాశి కుంట దండుమల్కాపురం, కైతాపురం, లక్కారం చౌటుప్పల మండల గ్రామాల చెరువులకు నీటిమల్లింపు కోసం నిధులు వెచ్చించి నిర్మాణం చేపట్టారని అన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజలు సుభీక్షంగా ఉండాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాక్షులు నల్ల పర్వతాలు యాదవ్, అధికార ప్రతినిధి పాశం రఘుపతి, తెదేపా పురపాలక కమిటీ అధ్యక్షులు సుంకరి జంగయ్య, యాట వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా డిసిపిని

# మార్యాదపూర్వకంగా కలిసిన చినుకని శివ ప్రసాద్

చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : భువనగిరి జిల్లా డిసిపి అక్షాంశ్ ఐపిఎస్‌ను ఆయన కార్యలయంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివ ప్రసాద్ మంగళవారం మార్యాదపూర్వకంగా కలిసారు. రాష్ట్రమంతా సహస్ర ఫౌండేషన్ చేపడుతున్న పలు సేవా కార్యక్రమాలపై వివరించారు. చేపడుతున్న కార్యక్రమాలపై డిసిపి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకని శివ ప్రసాద్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చీఫ్ అడ్వైజర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకరవర్గ సోషల్ మీడియా కో ర్డినేటర్‌గా నియమించిన

# ఎమ్మెల్యే సామెల్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు

## కొలిపాక సాయికుమార్ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ తుంగతుర్తి



నాగారం, మేజర్‌న్యూస్ : ఒక సామాన్య కార్యకర్తగా నిబద్ధతతో కాంగ్రెస్ పార్టీలో ఉండి పార్టీ అభివృద్ధికి, గెలుపు కొరకు పనిచేసిన నన్ను గుర్తించి నాగారం మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా ఉన్న నన్ను తుంగతుర్తి నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్‌గా నియమించిన తుంగతుర్తి స్థానిక శాసన సభ్యులు మందుల సామెల్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ పదవితో నాపై బాధ్యత పెరిగిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ చేసే అభివృద్ధి కార్యక్రమాలను పథకాలను నియోజకవర్గం వ్యాప్తంగా ప్రజల్లోకి తీసుకెళ్లి రెట్టింపు ఉత్సాహంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి గెలుపు కోసం అహర్నిషలు పనిచేస్తానని తెలిపారు.

# పెన్షన్ దారులకు న్యాయం చేయలేని అసమర్ధ ముఖ్యమంత్రి రేవంత్

## – పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ




హాలియా, మేజర్‌న్యూస్ : నాగార్జున సాగర్ నియోజకవర్గ చేయూత పెన్షన్ దారుల సన్నహాక సభ హాలియాలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి గార్డెన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్, విహెచ్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చేయుత పెన్షన్లు పెంచకుండా రేవంత్ రెడ్డి మోసం చేశాడు. 2023 ఎన్నికల సమయంలో నవంబర్‌లో నాకు ఓటు వేయండి డిసెం బర్‌లో పెరిగే పెన్షన్లు తీసుకోమని మాట్లా డిన రేవంత్ రెడ్డి ఓట్లు దండుకున్నాక దారుణంగా మోసం చేశాడని అన్నారు. చేతగాని స్థితిలో ఉన్న పెన్షన్ దారులకు న్యాయం చేయాలేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్థుడుగా మిగిలిపోతున్నాడని అన్నారు. పెన్షన్లు పెంచడమే లేదా రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి పీఠం మీద నుండి దిగిపోవడమో తేల్చుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పెన్షన్ల గురించి మాట్లాడకుండా కేసీఆర్ మౌనం వహించడం దుర్మార్గం అని అన్నారు. ప్రతిపక్ష పార్టీగా బిఆర్ఎస్ పెన్షన్ దారుల పక్షాన నిలవడంలో విఫలమైందని అన్నారు. రేవంత్, కేసీఆర్ పేద వర్గాలకు చెందిన వాళ్లు కాదు కనుక పేద వర్గాలకు చెందిన పెన్షన్ దారుల గోడు పట్టడం లేదని అన్నారు. అందువల్ల పేద వర్గాలకు చెందిన బిడ్డగా పెన్షన్ దారులకు న్యాయం జరగాలనే ఉద్దేశంతో ఈ పోరాటాన్ని ముందుకు నడిపిస్తున్నామని అన్నారు. వికలాంగులకు 6000, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు మిగతా పెన్షన్ దారులకు 4000 ఇవ్వాలని అలాగే ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న వారికి నూతన పెన్షన్ మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను సాధించేంతవరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. అక్టోబర్ 6 నుండి నవంబర్ 6 వరకు నెల రోజుల పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో దీక్షలు చేపడుతామని అన్నారు. ఈ సమావేశానికి విహెచ్‌పిఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలు చైతన్య రెడ్డి అధ్యక్షత వహించారు. అలాగే విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షుడు బాలకృష్ణ స్వాగత ఉపన్యాసం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని గ్రామాల నుండి అన్ని మండలాల నుండి పెన్షన్ దారులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోవింద్ మాదిగ రాష్ట్ర సమన్వయకర్త జానకి రామయ్య చౌదరి, ఎమ్మార్పీఎస్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఇరిగి శ్రీశైలం మాదిగ, ఎమ్మార్పీఎస్ హాలియా మండల ఇంచార్జి పోలేని యాదయ్య మాదిగ, నాయకులు గార్లపాటి ప్రసాద్మాదిగ, గడుసు సైదిష్ మాదిగ, తరి ఏడుకొండలు మాదిగ, ఏర్పుల వెంకటయ్య మాదిగ, మడుపు శ్రీనివాస్ మాదిగ, కళ్యాణ్ మాదిగ, నాయకులు రాజు, లక్ష్మి, ఇందిరా, కమలమ్మ, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెరటి కోళ్ల పెంపకం పై సంఘ బంధ మహిళలకు శిక్షణ

## 100 కోళ్ల యూనిట్‌తో సంవత్సరానికి ఒక్కో కుటుంబానికి రెండున్నర లక్షల అదనపు ఆదాయం




కోదాడ, మేజర్‌న్యూస్ : మహిళాభ్యున్నతికోసం రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మంగా ప్రవేశపెట్టిన ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా పెరటి కోళ్ల పెంపకానికి కోదాడ మండలంలో ఎంపిక చేయబడిన 150 మంది మహిళా సభ్యలకు సంఘ బంద కార్యాలయంలో పెరటికొళ్ల పెంపకం పై నిర్వహించిన శిక్షణా కార్యక్రమలో పాల్గొన్న అసిస్టెంట్ డైరెక్టర్ డా పి పెంటయ్య మాట్లాడుతూ దేశంలో నూటికి 98.7 మంది పశు ఉత్పత్తులనే ఆహారంగా తీసుకుంటున్నారని, మానవ ఆహారంలో అత్యంత ఆరోగ్యకరమైన మాంసాహారం నాటుకోళ్లు అని, ప్రస్తుత పరిస్థితుల్లో చాలా మంది అవగాహనతో నాటుకోడి మాంసం వైపు దృష్టి సారిస్తున్నారని, ఈ నేపథ్యంలో వాటిని సరియైన పద్ధతిలో ఆరోగ్యంగా పెంచితే మునుముందు మార్కెట్‌లో మంచి డిమాండ్‌తో అధిక లాభాలు వస్తాయని, అదేసమయంలో అంతటి ఆరోగ్యకరమైన మాంసం తిన్న మానవాళి ఆరోగ్యం కూడా బాగుంటుంది అన్నారు. ఇంటి వద్దనే మహిళలు తమ రోజు వారీ పనులు నిర్వహించుకుంటూ పెరటికోళ్ల పెంపకంతో అదనపు ఆదాయం పొందుతూ గ్రామ ఆరోగ్యాన్ని కూడా కాపాడిన వారవుతారని అంతటి సామాజిక భాద్యత కలిగిన పెరటికోళ్ల పెంపకాన్ని చక్కగా ఉపయోగించుకొని ఆర్థికంగా బలపడాలని సూచించారు.ఒక్కో సభ్యురాలికి 30 వేల రూపాయలతో 90 ఆడ, 10 మగకోడిపిల్లలు ఇవ్వడంజరుగుతుందని, ఆ తొంభై కోడిపిల్లలు పెరిగాక సంవత్సరానికి సరాసరి 150 గుడ్ల చొప్పున మొత్తం 13500 గుడ్లు వస్తాయని, వాటిని పొదిగేస్తే 10,800 పిల్లలు పుడతాయని, అందులో 10 శాతం చనిపోయినా 9720 పిల్లలు బ్రతుకుతాయి అన్నారు. ఒక్కో పిల్ల 30 రూపాయలకు అమ్మినా 2,91,600 రూపాయల ఆదాయం వస్తుంది అని తెలిపారు. ఒకవేళ గుడ్లను అమ్ముకున్నా ఒక్కో గుడ్డు 15 రూపాయల చొప్పున 2,25,000 రూపాయల ఆదాయం వస్తుంది అని సభ్యలకు సూచించారు. కోళ్లు ఆరోగ్యంగా ఉండాలంటే వాటికి వచ్చే రోగాలకు పద్ధతి క్రమంలో ఇంజక్షన్లు వేయించాలన్నారు. శిక్షణ కార్యక్రమములో కోదాడ మండల ఏపిఎం వెంకన్న, సీసీలు పరిమళ, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు క్రీడా దుస్తుల ప్రదానం



కోదాడ, మేజర్‌న్యూస్ : సూర్యాపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ వైష్ణవి స్కూల్ లో జరుగుతున్న సబ్ జూనియర్స్ బాల బాలికల కబడ్డీ కోచింగ్ క్యాంపులో పాల్గొన్న క్రీడాకారులకు శ్రీ వైష్ణవి స్కూల్ డైరెక్టర్ లక్ష్మణ్ రావు క్రీడా దుస్తుల ను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నామా నరసింహ రావు మాట్లాడుతూ క్రీడాకారులకు ఇంతటి అవకాశం కల్పించిన వైష్ణవి స్కూల్ వారికి, లక్ష్మణ్‌కు అసోసియేషన్ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపా అధ్యక్షులు రాంచంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, సైదులు మరియు క్రీడాకారులు ప్రదీప్ రమేష్ బాబు కోటేశ్వరరావు సత్యనారాయణ ఉదయ్ పాల్గొన్నారు.

# ఘనంగా అభినవ్ వర్ధంతి



కోదాడ, మేజర్‌న్యూస్ : చెస్ క్రీడలో ఆసియా చెస్ ఛాంపియన్ మేకల అభినవ్ పేరు చిరస్మరణీయమని టిపిసిసి డెలికేట్ మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావులు అన్నారు. మంగళవారం కోదాడలో మేకల అభినవ్ 24వ వర్ధంతి సందర్భంగా కోదాడ బాలుర పాఠశాల ఎదురుగా ఉన్న అభినవ్ విగ్రహానికి తల్లిదండ్రులు మేకల వెంకటేశ్వర్లు, అరుణ పట్టణ ప్రముఖులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్యంలోనే అంతర్జాతీయ క్రీడాకారుడిగా ఎదిగి ఎన్నో ఛాంపియన్ షిప్‌లు సాధించి కోదాడ పట్టణానికి, రాష్ట్రానికి, భారతదేశానికి, ప్రపంచంలో గుర్తింపు తెచ్చిన గొప్ప క్రీడాకారుడు అభినవ్ అన్నారు. గ్రాండ్ మాస్టర్ గా ఎదిగే దిశలో దురదృష్టవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెంది క్రీడా రంగానికి తీరని లోటు మిగిల్చారన్నారు. నేటి యువ క్రీడాకారులు అభినవ్ ఆశయాలను సాధించాలన్నారు. అనంతరం కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య, పైడిమర్రి సత్తిబాబు, రావెళ్ల సీతారామయ్య, బొలిశెట్టి కృష్ణయ్య, దేవరపల్లి నాగమల్లేశ్వరి, రామినేని శ్రీనివాసరావు, హెచ్ఆర్ రాజేష్, వీరబాబు, వేనేపల్లి శ్రీనివాసరావు, గంధం యాదగిరి, సంగిశెట్టి గోపాల్, పిట్టల భాగ్యమ్మ పంది తిరపయ్య, విద్యాసాగర్ రావు, జగన్మోహన్ రావు, రాము, కీతా వెంకటేశ్వర్లు సుందరి వెంకటేశ్వర్లు, గుండెల సూరి, వీరారెడ్డి, దొంగరి శ్రీనివాస్, కర్ల సుందర్ బాబు, పాయిలు జయరామయ్య, షేక్ బాగ్దాద్, కళ్యాణ్, షేక్ అలీ, చింతలపాటి శేఖర్, పత్తిపాక జనార్ధన్, రాజారావు, మేకల సుధాకర్, మేకల శేఖర్, వెంకటేశ్వర్లు, వెంకటరావు, దొంగరి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# 25న యాదగిరిగుట్టకు మాజీ మంత్రి హరీశ్ రావు

## స్వామివారి గిరిప్రదక్షిణలో పాల్గొనున్న సిద్ధిపేట ఎమ్మెల్యే

## బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామివారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 25వ తేదీన నిర్వహించే గిరిప్రదక్షిణలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు పాల్గొననున్నట్లు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య తెలిపారు. మంగళవారం పట్టణంలో మీడియాతో మాట్లాడారు. గురువారం తెల్లవారుజామునే 5 గంటలకు గిరిప్రదక్షిణలో పాల్గొని పాదయాత్రగా కొండపైకి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం ప్రధాన కార్యదర్శి గొంగిడి మహేందర్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఆలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, విద్యార్థి, యువజన విభాగం నాయకులు, నార్మూల్ డైరక్టర్లు, పాల సంఘం చైర్మన్లు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రామిరెడ్డి, బీఆర్ఎస్ బీసీ విభాగం " మండలాధ్యక్షుడు కవిడే మహేందర్, మాజీ కౌన్సిలర్ బూడిద సురేందర్, కర్రె శేఖర్, మాజీ ఎంపీటీసీ బీర్ల చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాహనాలను ఎస్ఐ తనిఖీ



రాజపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని నెమిల చౌరస్తా వద్ద ఎస్ఐ అనిల్ కుమార్ మంగళవారం సాయంత్రం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహన ఆర్సీలు, కాలుష్య నిర్ధారణ, ఇన్సూరెన్స్ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్సులను పరిశీలించారు. వాహనదారులు విధిగా నిబంధనలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, పెండింగ్ చలాన్లను చెల్లించాలని ఎస్ఐ కోరారు.

## ఏకగ్రీవ ఎన్నికలతో శారాజిపేట

# కుమ్మర సంఘం కొత్త కమిటీ అవతరణ

ఆలేరు, మేజర్‌న్యూస్ : ఆలేరు మండల పరిధిలోని శారాజిపేట గ్రామంలో కుమ్మర సంఘం గ్రామ కమిటీ ఎన్నికలు ఘనంగా నిర్వహించబడ్డాయి. రాష్ట్ర అధ్యక్షులు నడికుడి జయంత్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్యాజ్గిరి దయానంద్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం నేతృత్వంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి గోపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు ఎన్నికలు జరిగాయి. మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్, కో కన్వీనర్ కోరుటూరు ఉపేందర్, జీవిలికపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల కమిటీ సభ్యులు గంగాధరి సత్తయ్య, గంగాధరి పరమేశ్వర్, గంగాధరి శ్రావణ్ కుమార్, గంగాధరి శ్రీనివాస్, గంగాధరి పరమేష్, కట్కూరి బాలస్వామి సమక్షంలో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికల ఫలితంగా గౌరవ అధ్యక్షుడిగా నడికుడి రామ్ సత్తయ్య, అధ్యక్షుడిగా శనిగరం రవీందర్, ఉపాధ్యక్షుడిగా నడికుడి వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా శనిగరం సత్యనారాయణ, కోశాధికారిగా నడికుడి బాబు ఎంపికయ్యారు. సభ్యులుగా నడికుడి శ్రీనివాస్, శనిగరం లింగయ్య, నడికుడి హరిబాబు, నడికుడి వెంకటేష్, శనిగరం మధు, నడికుడి నితిన్, శనిగరం హరీష్, శనిగరం విక్రమ్, శనిగరం మణికాంత్, నడికుడి ప్రవీణ్, నడికుడి ప్రశాంత్, శనిగరం ప్రవీణ్, నడికుడి నవీన్, నడికుడి వినయ్, నడికుడి భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ గంగాధరి సుధీర్ కుమార్ మాట్లాడుతూ %-% "శారాజిపేట గ్రామంలో కుమ్మర కులస్తుల ఐక్యత మరోసారి ప్రతిఫలించింది. కొత్తగా ఎన్నుకోబడిన కమిటీ గ్రామ అభివృద్ధి, కుల సంక్షేమం, యువతకు ప్రోత్సాహం కల్పించే కార్యక్రమాలను చేపడుతుందని ఆశిస్తున్నాను. గ్రామంలోని ప్రతి కుటుంబం అభివృద్ధి చెందేలా, కుల ఐక్యత మరింత బలపడేలా కొత్త కమిటీ కృషి చేస్తుంది" అని తెలిపారు.శారాజిపేట గ్రామ కుమ్మర కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఎన్నికలను విజయవంతం చేశారు.

# పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించాలి

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించాలని చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. అనంతరం విహెచ్‌పిఎస్ మండల అధ్యక్షులు మేతరీ రాములు ఆధ్వర్యంలో వికలాంగులు, పెన్షన్ దారులు మర్రిగూడ నుండి మునుగోడుకు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి మహాజన సోషలిస్ట్ పార్టీ ఎంఎస్‌పి నల్గొండ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా తిరుమలేష్ మాదిగ, విహెచ్‌పిఎస్ మహిళ మండల అధ్యక్షురాలు పోలే కావేరి, విహెచ్‌పిఎస్ లెంకలపల్లి గ్రామశాఖ తిరుమని యాదయ్య, ఎంఎస్‌పి మండల అధ్యక్షులు మైలారపు రాజు మాదిగ, ఉపాధ్యక్షులు పి.శేఖర్, ఎంఎస్‌పి మండల నాయకులు యాచారం శివ కుమార్ మాదిగ, ముత్తయ్య, అంజయ్య, నర్సింహా, పెంటయ్య, లక్ష్మయ్య, మల్లమ్మ, పద్మ, భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.



సూర్య
24-09-2025 బుధవారం

# ముస్లింల సంక్షేమం కోసమే మైనార్టీ మహిళా యోజన

## మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్



హాలియా, మేజర్‌న్యూస్ : ముస్లింల సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ మైనార్టీ మహిళ యోజన పథకాన్ని ప్రవేశపెట్టిందని నాగార్జున సాగర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మోహినుద్దీన్ అన్నారు. మంగళవారం హాలియా పట్టణంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ మైనార్టీల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రెండు కొత్త పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఇందిరమ్మ మైనార్టీ మహిళా యోజన పేరుతో ఒంటరి మహిళలు, వితంతువులు, విడాకులు తీసుకున్న వారు అనాథ మహిళలకు రూ.50000 ఆర్థిక సహాయం అందించనుంది. రేవంతన్నా కా సహారా కింద ఫకీర్, దూదేకుల వంటి వెనుకబడిన వర్గాలకు రూ.లక్ష గ్రాంట్‌తో మోపడ్స్ ఇవ్వనుంది. అర్హులు అక్టోబర్ 6 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రెండు పథకాలను ముస్లిం మైనార్టీలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ రెండు స్కీములు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తాయన్నారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తాయన్నారు. మహిళలు చిన్న వ్యాపారాలు మొదలుపెట్టి స్వయం ఉపాధి పొందేలా ఇందిరమ్మ యోజన తోడ్పడుతుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చి వెంటనే అమలు చేసే నాయకుడని కొనియాడారు. మైనార్టీలంతా రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఋణపడి ఉండాలన్నారు.

### కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో

# ఘనంగా బతుకమ్మ సంబరాలు

## – బతుకమ్మ పాటలకు ఆడి, పాడిన న్యాయమూర్తులు





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. న్యాయమూర్తులు, మహిళా న్యాయవాదులు తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి పూజలు నిర్వహించి బతుకమ్మ పాటలకు ఆడి పాడారు. ఈ సందర్భంగా సబ్ జడ్జి కే.సురేష్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణలో ప్రకృతిని ఆరాధించే అతిపెద్ద పూల పండుగ అని అతివృష్టి, అన్నావృష్టి కలుగకుండా ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని భగవంతుడిని కోరుకున్నారు. ఈ సందర్భంగా అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కే.భవ్య, జూనియర్ సివిల్ జడ్జిలు ఎండి ఉమార్, జాకీయా సుల్తానా, బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు ఉయ్యాల నరసయ్య, రామకృష్ణ, రాధాకృష్ణమూర్తి, సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, గట్ల నరసింహారావు, ఈదుల కృష్ణయ్య, రంగారావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### అందరికీ ఆదర్శంగా నిలిచిన యువ రైతు

# దాసరి శ్రీశైలం మృతి అత్యంత బాధాకరం

## – ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి

## – యువ రైతు కుటుంబానికి అండగా నిలిచిన చైర్మన్



మునుగోడు, మేజర్‌న్యూస్ : అందరికీ ఆదర్శంగా నిలిచిన యువ రైతు దాసరి శ్రీశైలం మరణం అత్యంత బాధాకరం అని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన యువరైతు దాసరి శ్రీశైలం ఇటీవల అకాల మరణం చెందిన విషయం తెలుసుకున్న ఆయన మంగళవారం దాసరి శ్రీశైలం స్వగృహానికి వెళ్లి శ్రీశైలం మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలుపుతూ శ్రీశైలం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించినారు. అనంతరం కుటుంబ సభ్యుల్ని పరామర్శించి తన వంతుగా రూ.10,000 రూపాయలు ఆర్థిక సహాయంను అందజేశారు. పిల్లల పైచదువులకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.డిసిసిబి బ్యాంకులో శ్రీశైలం తీసుకున్న వ్యవసాయ రుణంలో తగ్గించే అవకాశం ఉంటే చైర్మన్‌గా నా వంతు సహకారం ఉంటుందని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి గ్రామ మాజీ సర్పంచ్ జాల వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు మక్కెన అప్పారావు,సింగిల్ విండో డైరెక్టర్ మాదరగోని యాదయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు దాంయాదయ్య,ఉపాధ్యక్షులు జీడిమెట్ల వెంకటయ్య తది తరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కుంభం చొరవతో బునాదిగాని కాలువ గండి పూడ్చివేత

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండలంలోని పహిల్వాన్ పురం గ్రామంలో గల బునాది గాని చెరువులోకి వచ్చే కాలువకు ఎర్రబెల్లి సమీపంలోని నార్లకుంట వద్ద గండి పడింది. ఈ విషయాన్ని తెలుసుకున్న రైతులు వెంటనే ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వలిగొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపిటిసి గాడిపల్లి యాదయ్య ఆధ్వర్యంలో జెసిబితో గండి పడిన ప్రాంతాన్ని గత రెండు రోజులుగా నిరంతరం శ్రమించి పూడ్చివేశారు. దీంతో కాల్వ ద్వారా చెరువు ద్వారా సాగునీరు ఉపయోగించుకునే రైతులంతా ఎమ్మెల్యే కుంభంఅనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రభుత్వం తక్షణమే రైస్ మిల్లర్స్ పెండింగ్ బకాయిలను చెల్లించాలి

## నలగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి మిర్యాల వెంకన్న



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వం తక్షణమే రైస్ మిల్లర్స్ పెండింగ్ బకాయిలను చెల్లించాలనీ నలగొండ జిల్లా రా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యదర్శి మిర్యాల వెంకన్న ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రా రైస్ మిల్లుల పెండింగ్ మిల్లర్స్ చార్జింగ్ బకాయిలు కొన్ని సంవత్సరాల నుండి ఉన్నందున మిల్లర్స్ ప్రభుత్వానికి ఇచ్చే పర్సంటేజీలో బియ్యము దిగుబడి రాక కొంత నష్టాల ఊబిలో ఉండిపోయారానీ అవేదన వ్యక్తం చేశారు. చార్జింగ్ ట్రాన్స్పోర్ట్ బకాయిలు పెండింగ్లో ఉండటం వల్ల మిల్లర్స్ మిల్లులు నడపలేక, చార్జీలకు డబ్బులు లేక పూర్తిగా కుదేలైపోయారని వాపోయారు. గత శాతం కంటే మిల్లర్స్ నష్టాల ఊబిలో చిక్కుకొని మిల్లులో ప్రభుత్వానికి ఎఫ్‌సిఐ గాని సివిల్ సప్లై కానీ బియ్యం పెట్టీ బిల్లులు రాక నష్టాల్లో ఉండి 50 శాతం మిల్లులో మూతపడే మూతపడే అవకాశము ఉన్నదన్నారు. ప్రభుత్వం 2020-26 సంవత్సరం సీజన్ వడ్లు వచ్చే లోపు బకాయిలను విడుదల చేయాలని కోరారు.

# చిన్నారులలో పోషకాహార లోపం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

## ఎసిడిపిఓ దేప వెంకటమ్మ



మునుగోడు, మేజర్‌న్యూస్ : చిన్నారులలో పోషకాహార లోపం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ ఎసిడిపిఓ దేప వెంకటమ్మ సిబ్బందికి సూచించారు.మంగళవారం పోషణ మాసంలో భాగంగా మండలంలోని చీకటిమామిడి 1 అంగన్వాడి కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పౌష్టికాహారం తయారు చేయడంలో పురుషుల భాగస్వామ్యం చేశారు. బంక మట్టితో, తాటాకులతో, కాగితాలతో తల్లులు స్వదేశీ బొమ్మలు తయారు చేయించారు. ఫ్రీ స్కూల్ మెటీరియల్ పై తల్లులకు అవగాహన కల్పించారు. తల్లులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శివేష, అంగన్వాడీ టీచర్ విజయ, ఆయా ఇందిరమ్మ, గర్భిణీలు, బాలింతలు, ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

## – శ్రీ మత్స్యగిరిగుట్ట ధర్మకర్త ఈతాప రాములు

వలిగొండ, మేజర్‌న్యూస్ : రైతులు పండించిన పత్తిని కొనుగోలు చేసేందుకు మండలంలోని పత్తి కాటన్ మిల్లులలో సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శ్రీమత్స్యగిరిగుట్ట ధర్మకర్త ఈతాప రాములు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీసీఐ కేంద్రాలు ఏర్పాటు కాకపోవడంతో ప్రైవేట్ వ్యాపారస్తులకు తక్కువ ధరకు విక్రయించి రైతులు నష్టపోయే పరిస్థితి ఉంటుందని అన్నారు. సీసీఐ ద్వారా వెంటనే కొనుగోలు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని అధికారులను ఆయన కోరారు.

# దేవి నవరాత్రి ఉత్సవాలు



బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండలకేంద్రంలో శివయూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రెండవరోజు అమ్మవారు గాయత్రీ దేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఈ పూజా కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు కట్ట శ్రీకాంత్‌గౌడ్ కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవాని దీక్ష దారులు, భక్తులు, గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**చింతపల్లి :** దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమైనాయి.





ఆయా గ్రామాలలో మండపాలు ఏర్పాటు చేసి నిర్వాహకులు గ్రామస్తుల సహకారంతో పెద్ద ఎత్తున అమ్మవారికి పూజ నిర్వహిస్తున్నారు. మాల్ శ్రీ గాయత్రి పీఠం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన దుర్గామాత గాయత్రి దేవిగా అలంకరించారు. మాల్ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించారు. 2వ రోజు గణపతి పూజ, నవగ్రహారాధన, స్వస్తి పుణ్యావచనము, కుంకుమార్చన, అనంతరము శ్రీ గణపతి హెూమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమంలో ఊరే సురేష్, ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, మాస భాస్కర్, బండారు సీతారాములు, శ్రీనివాస స్వీట్స్ యజమాని పాలకూర్ల వెంకటయ్య, ఆలయ పూజారి శ్రీకాంత్ శర్మ, పాండ్యన్ పంతులు, మహిళలు, స్థానిక వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు. మాల్ త్రిశూల్ యూత్ సభ్యులు ఏర్పాటు చేసిన దుర్గామాతకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గోడకొండ్ల రచ్చబండ దగ్గర దుర్గామాతను ప్రత్యేకంగా అలంకరించారు. కురుమేడు, పోలేపల్లి రాంనగర్, తక్కలపెల్లి, ఉమ్మాపురం, మోదుగుల మల్లేపల్లి, పి.కే.మల్లె పెల్లి (వింజమూరు విష్ణు చారి, సిద్ధాంత్) కురుమ పెల్లి, వెంకటంపేట, చింతపల్లి మండల కేంద్రంలో దుర్గామాతను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు ప్రతిరోజు ప్రత్యేకంగా అలంకరించి హెూమ కార్యక్రమాలు నిర్వహించి ప్రతిరోజు అన్న ప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ ఊరే లక్ష్మణ్, కమిటీ సభ్యులు, వ్యాపారస్తులు తెలిపారు. అదేవిధంగా గోడకొండ్ల, పోలే పల్లి రాంనగర్, తక్కల్లపల్లి గ్రామంలో దుర్గాభవాని భక్తులు మాలధారణ చేశారు.

దుర్గామాతకు రెండో రోజు మండల వ్యాప్తంగా భక్తులు ప్రత్యేక పూజ నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన దుర్గామాతకు గాయత్రి మాతగా అలంకరించారు. కురుమేడు మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేతా శ్రీశైలం దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు, భవాని భక్తులు తదితరులు ఉన్నారు.





**కోదాడ :** దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా కోదాడ పట్టణంలో పలుచోట్ల ఏర్పాటుచేసిన కనకదుర్గ అమ్మవారి విగ్రహాలు భక్తులచే పూజలు అందుకుంటున్నాయి. రెండవ రోజు మంగళవారం అమ్మవారు భక్తులకు గాయత్రీ దేవి అలంకరణలో దర్శనమిచ్చింది. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. వేద పండితులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. శరన్నవరాత్రుల ఉత్సవాలు అదేవిధంగా మంగళవారం కావడంతో ఆంజనేయ స్వామికి పూజా కార్యక్రమాలు నిర్వహించి దాతల సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని దాతలు, ఆలయ కమిటీ సభ్యులు కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు జూకూరి అంజయ్య, సెక్రటరీ కోట తిరుపతయ్య, బ్యాటరీ చారి బాడిశా సత్యం, అన్నదాన నిర్వాహకులు హనుమంతరావు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

**మోత్కూర్ :** మోత్కూర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక సంఘం



భవనంలో శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలు సాంప్రదాయబద్దంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మ వారు శ్రీ బాల త్రిపుర సుందరి అవతారంలో దర్శనమిచ్చారు. అర్చకులు హరి బాబు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా విగ్రహ దాతలు బుస్సా రవి, సరిత దంపతులు పూజలో పాల్గొన్నారు. రెండవ రోజు గాయత్రి దేవి అవతారంలో అలంకరించి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు మొగుళ్లపల్లి సోమయ్య, గౌరవఅధ్యక్షులు సోమ వెంకటేశ్వర్లు, కోశాధికారి బుక్క విశ్వనాధం, పిఆర్‌ఓ బండారు ప్రసాద్, సంఘ ప్రతినిధులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



**నార్కెట్‌పల్లి :** మండల కేంద్రంలోని ఆర్‌టిసి బస్టాండ్ ఆవరణలో దసరా పండుగ సందర్భంగా గుడి వద్ద నిర్వహించిన శ్రీదుర్గా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు జాల మంజుల సైదులు యాదవ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు నార్కెట్‌పల్లి గ్రామ ప్రజలపై ఉండాలని రైతులు సంతోషంగా ఉండాలని పాడి పంటలు బాగా పండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పాశం శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ గౌడ్, ప్రజ్ఞాపురం సత్యనారాయణ, జిల్లా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్రపాలకుడికి విశేషముగా ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి పుణ్యక్షేత్రంలో మంగళవారం నిత్యారాధనలతో పాటు క్షేత్రపాలకుడైన ఆంజనేయ స్వామిని కొలుస్తూ ఆకు పూజ పర్వాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. యాదాద్రి కొండ పై అనుబంధ శివాలయం చెంతన ఉన్న క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి ఆకుపూజను ఘనంగా నిర్వహించారు. హనుమంతుడిని సింధూరంతో అలంకరించి అభిషేకించారు. తమలపాకులతో అర్చించి లలితాపారాయణం చేశారు. ఆంజనేయస్వామికి ఇష్టమైన వడపప్పు, బెల్లం, అరటి పండ్లను నైవేద్యంగా సమర్పించారు. ఈ పూజల్లో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## పశువుల పాకలు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలి

### డిఆర్డిఓ పిడి శేఖర్ రెడ్డి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : పశువుల పాకలు మంజూరైన లబ్ధిదారులు నిర్ణీత సమయం అక్టోబర్ చివరి నాటికి నిర్మాణ పనులు పూర్తి చేయాలని జిల్లా డిఆర్డిఓ పిడి శేఖర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన శివన్నగూడ, లేంకలపల్లి గ్రామాల్లో పర్యటించారు. మండలానికి 51 పశువుల పాకల షెడ్లు మంజూరు కాగా 92000 రూపాయల పూర్తి సబ్సిడీతో ప్రభుత్వం లబ్ధిదారులకు అందించనుంది. అక్టోబర్ నెల నాటికి పూర్తిచేయని లబ్ధిదారులను తొలగించి కొత్తవారిని ఎంపిక చేయాలని శేఖర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. లెంకలపల్లి గ్రామంలో గత సంవత్సరం నుండి అమలు చేస్తున్న బ్లాక్ ప్లాంటేషన్ ఏరియాలో కొంత భాగం ఖర్జూర, ఈత మొక్కలను నాటాలని అధికారులకు సూచించారు. శివన్నగూడ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఐకెపి శ్రీనిధి రికవరీ, వయోజన వృద్యాప సంఘాల ఏర్పాటు గురించి వారికి పలు సూచనలు చేశారు. అనంతరం పంచాయతీ రికార్డులను పరిశీలించారు. అంగన్వాడిలో ఏర్పాటు చేసిన నూతన మరుగుదొడ్డి, గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నర్సరీ గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జయరాజు, ఈసీ వివేక్, ఏపీఎం వెంకటేశ్వర్లు, కార్యదర్శులు లక్ష్మి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

### తగ్గించిన జీఎస్టీ ప్రకారం

## కిరాణా షాపుల్లో వస్తువుల ధరలు తగ్గించాలి

### ప్రగతిశీల యువజన సంఘం

### రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ డిమాండ్

ఆలేరు, మేజర్‌న్యూస్ : 2017 నుండి ప్రజల సొమ్మును జిఎస్టీ పేరుతో దోచుకున్న కేంద్ర ప్రభుత్వం ఇటీవల జిఎస్టీలో మార్పులు చేసింది. సెప్టెంబర్ 22, 2025 నుండి అమలులోకి తెచ్చిన నూతన జిఎస్టీ విధానం ప్రకారం, కిరాణా దుకాణాల్లో నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ డిమాండ్ చేశారు. ఆలేరు న్యూ డెమోక్రసీ కార్యాలయంలో ప్రగతిశీల యువజన సంఘం జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడిన బేజాడి కుమార్ "గత 8 ఏళ్లుగా ప్రజల పై జిఎస్టీ పేరుతో ఆర్థిక భారం మోపి, జనాల శ్రమను దోచుకున్న కేంద్ర ప్రభుత్వం, తాజాగా జిఎస్టీలో కొన్ని మార్పులు తీసుకువచ్చింది. బీజేపీ నాయకులు ఇప్పుడీ మార్పులను ప్రచారం చేస్తూ ప్రజలకు మేలు చేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారు.కానీ నిజానికి, గత ఎనిమిది ఏళ్లుగా ప్రజలను దోచుకున్నామని అంగీకరించడమే అవుతుంది. ముందుగా ప్రజలకు క్షమాపణ చెప్పాలి" అన్నారు. అదే సమయంలో, "18%, 12% పన్ను ఉన్న వస్తువులను 5%కు, 5% పన్ను ఉన్న వస్తువులను 0%కు తగ్గించినట్లు కేంద్రం ప్రకటించినా, వ్యాపారులు మాత్రం ఆ ప్రయోజనాన్ని వినియోగదారులకు అందించడం లేదు. దసరా పండుగ ముందు కిరాణా వస్తువుల డిమాండ్ పెరుగుతున్న సమయంలో పాత ధరలకే విక్రయించడం వల్ల ప్రజలు నష్టపోతున్నారు. ధరలు తగ్గించడం వల్ల సాధారణ, మధ్యతరగతి, పేద ప్రజలకు గణనీయమైన ఆర్థిక ఉపశమనం లభిస్తుంది. కాబట్టి వ్యాపారులు నిబంధనలకు కట్టుబడి వెంటనే ధరలను తగ్గించాలి. లేనిపక్షంలో పివైఎల్ తరపున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం" అని బేజాడి కుమార్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మరుజొడు సిద్దేశ్వర్, కార్యదర్శి సాదుల శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందుల సిద్దులు, చెకిలం వెంకటేష్, సహాయ కార్యదర్శులు వడ్లకొండ నాగరాజు, చిరబోయిన బాలకృష్ణ, జిల్లా నాయకులు కుండే బీరయ్య, చెకిలం కుమారస్వామి, దడిగే కృష్ణ, ఆకుల కృష్ణ, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

21 నెలలు గడిచిన కొత్త పెన్షన్ రాలేదు...

## ఉన్న పెన్షన్ పెరగలేదు

### – ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ





మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి 21 నెలలు గడిచిన కొత్త పెన్షన్ రాలేదు ఉన్న పెన్షన్ పెరగలేదనీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక పిఆర్ఆర్ గార్డెన్లో వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారుల మునుగోడు నియోజకవర్గం స్థాయి సన్నాహక సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చేయూత పెన్షన్ దారుల పెన్షన్లు పెంచడం కోసం గత రెండు నెలలుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ ఇక్కడికి వచ్చునన్నారు. ఇప్పటికే పెన్షన్ పొందుతున్నారు 45 లక్షల మంది ఉన్నారన్నారని వారికి ఇప్పటికీ పెరగలేదని, కొత్తగా 10 లక్షల మంది అర్హులైన పెన్షన్ దారులు వారు చాలా మంది ఉన్నారన్నారు. వికలాంగుల మరియు చేయూత పెన్షన్ దారులకు ఇచ్చిన హామీ సీఎం రేవంత్ రెడ్డి మాట నిలబెట్టుకోలేదనీ విమర్శించారు. ఓట్లు వేయించుకొనీ గద్దెనెక్కిన సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోలేదని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే వితంతువుల వికలాంగుల పెన్షన్లు 2000 నుంచి 4000కు, 4000 నుంచి పెన్షన్ 6000 లకు కదలలేని వికలాంగులకు నెలకు 15 వేల పెన్షన్, నూతన పెన్షన్ దారులకు వెంటనే పెన్షన్లను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. 21 నెలలు గడిచిన ప్రతి పక్ష నాయకుడు అసెంబ్లీకి రాలేని అసమర్థుడు మాజీ సీఎం కేసీఆర్ అని ఆరోపించారు. సమర్థుడు ఐతే గదిలో ఉంటాడా అని అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యల పై పోరాటం చేయాలా అని ప్రశ్నించారు. ప్రజా చైతన్యం పెంచారని దానికి మీ దగ్గరికి వచ్చానన్నారు. పేద వర్గాల పెన్షన్ పెరిగే వరకు నా పోరాటం ఆగదు అన్నారు.బాధిత వర్గాల న్యాయమే చేయడం నా లక్ష్యం అన్నారు. ఎమ్మార్పీఎస్ చొరవ వలనే పేదలకు ఆరోగ్యశ్రీ డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వం తక్షణమే వికలాంగుల, చేయుట పెన్షన్ దారుల పెన్షన్లను పెంచకపోతే నవంబర్ 26 చలో హైదరాబాద్ మహాగర్జన సభను పెడుతున్నామన్నారు. సభకు రావడానికి గ్రామస్థాయి చేయూత పెన్షన్ దారులు రావడానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభాధ్యక్షులు విహెచ్‌పిఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు మత్స్యగిరి, విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు తలారి సహదేవులు, మేతరి రాములు, శోభ,ఆవుల లింగయ్య యాదవ్, వృద్ధాప్య పెన్షన్ దారుడు ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి మేడి శంకర్ మాదిగ, జిల్లా అధ్యక్షులు ఎరిగి శ్రీశైలం మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎర్రసాని గోపాల్ మాదిగ, ఎమ్మెస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పందుల అంజయ్య మాదిగ, ఉపాధ్యక్షులు పందుల వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పందుల మల్లేష్ మాదిగ, పందుల సంపత్ మాదిగ, టౌన్ ప్రెసిడెంట్ బోయపర్తి యాదయ్య మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో

## ఎస్.కె.లతీఫ్ సంతాప సభ

ఆలేరు, మేజర్‌న్యూస్ : ఆలేరు పట్టణ కేంద్రంలో ఆవాజ్ జిల్లా అధ్యక్షులు ఎంఏ.ఇక్బాల్ మాట్లాడుతూ సెప్టెంబర్ 25న యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం సుందరయ్య భవనంలో దివంగత నాయకులు,ఆవాజ్ రాష్ట్ర నాయకులు, ముస్లిం సంచార జాతుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.కే.లతీఫ్ సంతాప సభ ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జరగనుంది.ఈ సందర్భంగా ఎంఏ.ఇక్బాల్ మాట్లాడుతూ మైనార్టీల హక్కుల కోసం,సమాజంలో మతసామరస్యం కోసం జీవితాంతం పాటుపడిన ఎస్.కే.లతీఫ్ ను స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఈ సంతాప సభకు లౌకిక,ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాల నాయకులు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండి.అజ్మత్, ఎండి.ఖలీల్, ఎండి.మతిన్, ఎం.డి.బద్రు, ఎండి.అఖిల్ పాల్గొన్నారు.

## మునుగోడు ప్రజలను మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలి

### – డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్

### – తక్షణమే 50 పడకల ప్రభుత్వాసుపత్రిని ఏర్పాటు చేయాలి




మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు ప్రజలను మెరుగైన వైద్యం అందించి ఆదుకోవాలనీ డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లం మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంగా చెప్పుకోవడానికి మాత్రమే మునుగోడు వినిపిస్తుందని, కనీసం మండలంలో ఉన్నటువంటి పేద ప్రజలు వైద్యం చేయించుకోవడానికి సరైనటు వంటి ఆసుపత్రి లేకపోవడం చాలా దుర్మార్గమైనటువంటి విషయం అని విమర్శించారు. ప్రతిరోజు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వివిధ చికిత్సల కోసం సుమారు 150 నుంచి 200 మంది వరకు నిత్యం వస్తూ ఉంటారని, కనీసం వారు త్రాగడానికి త్రాగునీటి సౌకర్యం అలాగే మూత్రశాలలు లేకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేక ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్నారని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి ఈ యొక్క సమస్య కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఎన్నికలలో మునుగోడులో 50 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేస్తామని చెప్పినటువంటి హామీని తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మండల ప్రజలకు మెరుగైనటువంటి వైద్యం అందే వరకు తమ పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయక కార్యదర్శి కట్ట లింగస్వామి, మండల అధ్యక్షుడు బొడ్డుపల్లి నరేష్, మండల ఉపాధ్యక్షులు యాట శ్రీకాంత్, పగిళ్ల యాదయ్య, మండల నాయకులు బొందు శివ, కుక్కల మహేష్ పాల్గొన్నారు.

## మంతపురి వాసికి తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో గుర్తింపు

ఆలేరు, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం మంతపురి గ్రామానికి చెందిన బండారి ప్రసాద్ ముదిరాజ్ కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తూనే సమాజ సేవలో విశేష పాత్ర పోషిస్తున్నారు. నిరుపేద కుటుంబం నుండి వచ్చిన ఆయన, తనలాంటి పేద కుటుంబాల విద్యార్థులకు సహాయం చేస్తూ, స్టేట్, సెంట్రల్ పోలీస్ ఉద్యోగాలకు అభ్యసిస్తున్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారు. సైనిక గ్రూప్ పేరుతో వాట్సాప్ మాధ్యమం ద్వారా 8000 మందికి పైగా విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, షూస్, ట్రైనింగ్ లాంటి సౌకర్యాలు కల్పించారు. ఈ క్రమంలో ఇప్పటి వరకు 175 మందికి పైగా విద్యార్థులు ఉద్యోగాలు సంపాదించేలా సహకరించారు. ఆయన చేసిన సేవలను గుర్తించి తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో ఆయనకు ప్రత్యేక స్థానం కల్పించింది. ఈ అవార్డును యువజన, క్రీడలు, మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ చేతుల మీదుగా సైనిక గ్రూప్ ఫౌండర్ బండారి ప్రసాద్ ముదిరాజ్ స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు మిత్రులు, శ్రేయోభిలాషులు అభినందనలు తేలియజేశారు.

## కళాకారులను ఆదుకోవాలి

### చెక్క వెంకటేష్

ఆలేరు, మేజర్‌న్యూస్ : గ్రామీణ ప్రాంత కళాకారులను ప్రభుత్వం తప్పనిసరిగా ఆదుకోవాలని తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి చెక్క వెంకటేష్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆలేరు పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కళాకారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో కళాకారుల పాత్ర ఎనలేనిదని పేర్కొన్నారు.కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు,ఆర్థిక సాయం అందజేయడంతో పాటు గ్రామీణ కళాకారులకు రాష్ట్రస్థాయి కార్యక్రమాల్లో అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు.కోలాటం కళాకారులకు రవీంద్రభారతిలో జరిగే సద్దుల బతుకమ్మ వేడుకల్లో,యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో అవకాశం ఇవ్వాలని కోరారు.అనంతరం కళాకారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాకారులు పార్వతమ్మ, కంది రేణుక, అంతి అనిత,కళ్ల ఉపేంద్ర,కంటి మహేంద్రా,పుట్ట లలిత,పుట్ట అనిత, గాలమ్మ, శోభ,రాములమ్మ,ఉపేంద్ర,రాని,లావణ్య,యాదమ్మ,లక్ష్మి నరసింహ, పూలమ్మ, మంజుల,బుచ్చమ్మ,విజయ,శారద,మమత,రేణుక,అనిత పాల్గొన్నారు.

### కార్మికుడు గణేష్ చొరవతో

## ప్రభుత్వ పాఠశాలకు 150 కుర్చీల విరాళం




ఆలేరు, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన యువకుడు కార్మికుడు చింతకింది గణేష్ చూపిన చొరవతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు 150 కుర్చీలు విరాళంగా అందజేశారు. చర్లపల్లిలోని ఐకామ్ టెలి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో గణేష్ ఉద్యోగం చేస్తూ,తన గ్రామ పాఠశాలలో విద్యార్థులు కుర్చీలు లేక ఇబ్బందులు పడుతున్న విషయం కంపెనీ యాజమాన్యానికి తెలియజేశారు.విద్యార్థుల కష్టాలను అర్థం చేసుకున్న కంపెనీ యాజమాన్యం,వెంటనే స్పందించి సుమారు 150 కుర్చీలను విరాళంగా అందజేసింది.ఈ సందర్భంగా టంగుటూరు గ్రామ మాజీ ఎంపీటీసీ జూకంటి అనురాధ అనిల్ గారు మాట్లాడుతూ "ప్రైవేట్ కంపెనీలు ఇలా గ్రామీణ ప్రాంతాల్లో పాఠశాలల అభివృద్ధికి ముందుకు రావడం ప్రశంసనీయమని, ముఖ్యంగా గణేష్ వంటి యువకులు తమ గ్రామం కోసం చూపిన పట్టుదల నిజంగా ఆదర్శనీయం" అని తెలిపారు.అలాగే కంపెనీ యాజమాన్యం పాతూరి రామారావు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,కుర్చీలు అందించిన గణేష్ ను సన్మానించారు. కుర్చీలతో విద్యార్థుల పాఠశాల వాతావరణం మెరుగుపడుతుందని, పిల్లల చదువుపై మరింత దృష్టి సారించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎలగందుల రాములు, చింతకింది వెంకట ఋషి, బట్టికాడి శ్రీను, భూపేల్లి రాజు, కల్లెపు శ్రావణ్, షాపురం సంపత్, కందుల నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## వీరి భారి నుండి రక్షించండి

### తప్పుడు రికార్డు జారీ పై అధికారుల పై చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆర్డిఓలకు ఫిర్యాదు

నల్లగొండ ప్రతినిధి, మేజర్‌న్యూస్ : నల్లగొండ పట్టణ పరిధిలోని కేశరాజుపల్లికి చెందిన రావిరాల రామలచ్చయ్య,రావిరాల రవి కిరణ్, పెరుమాళ్ళ శశికళ, కోడి రేఖల యాదగిరి విశ్వకలలకు సర్వే నెం.123లో ఎ.1.08 గుంటల భూమిని 1 జూలై1980లో కేశరాజుపల్లి గ్రామానికి చెందిన గాలి శ్రీరాములు,మాడుగుల ఎల్లయ్య ద్వారా ఎ.1.35 గుంటల భూమిని కొనుగోలు చేసారు. ఈ క్రమంలో 0.04 గుంటల భూమిని రైల్వే శాఖకు కేటాయించారు. ధీనిని రెవెన్యూ అధికారులు రికార్డుల నుంచి తొలగించలేదని బాధితులు తెలిపారు. ఈ విషయంపై గతంలో మూడుసార్లు ఫిర్యాదు చేశాం. సదురు వ్యక్తులపై పోలీసులు కేసు చేశారు. ఈ మధ్యలో కాలంలో భూమి చుట్టూ నిర్మించిన సిమెంటు హద్దురాలను ధ్వంసం చేశారు. ఈ విషయంపై తిప్పర్తి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసాం. సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఆర్డిఓలకు ఫిర్యాదు చేశామని బాధితులు తెలిపారు. భూమి లేకుండా ధరణి పోర్టల్ ఆధారంగా రికార్డు పొందన వారు దౌర్జన్యాల పాల్పడుతున్నారని తెలిపారు. రెవిన్యూ అధికారుల తప్పిదంతో మేము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

# కోదాడలో గంజాయి కలకలం

## మామిడికాయల గోడౌన్‌లో కింటాకు పైగా గంజాయిని వదిలి వెళ్ళిన గుర్తు తెలియని వ్యక్తులు

## గంజాయి స్వాధీనం చేసుకొని దర్యాప్తు చేస్తున్న పట్టణ పోలీసులు





కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలో గంజాయి కలకలం లేపింది. పట్టణం లోని ఓ మామిడికాయల గోడౌన్‌లో మంగళవారం గంజాయి బస్తాలను గుర్తించిన స్థానికులు కొందరు పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చారు. పట్టణ శివ శంకర్ నాయక్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది గోడౌన్ కెళ్ళి పరిశీలించగా కింటాకు పైగా గంజాయి ఐదు బస్తాలలో అక్కడ ఉండటాన్ని పోలీసులు గమనించి దానిి స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వచ్చేసరికి అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు అక్కడ వదిలేసి ఉంటారని పోలీసులు తెలిపారు. ఆ గోడంకు ఓరు వచ్చి వెళ్లారు ఎవరు పడేసారని దాని విషయంపై ఆ ప్రాంతంలో సీసీ కెమెరాలు పుటేజలను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఇటీవల ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు పోలీసులు గంజాయిపై గట్టి నిఘ పెట్టడంతో భయపడి గోడంలో పడేసి ఉంటారని పలువురు చర్చించుకుంటున్నారు.

# స్వామివార్లను దర్శించుకున్న మాజీ ప్రభుత్వ విప్, మాజీ డిప్యూటీ స్పీకర్





యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మంగళవారం కరీంనగర్ పట్టణం లోని రామాలయంలో స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన, కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం గ్రీన్ ఇండియా ఛాలెంజ్ వారి ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జమ్మి చెట్టు మొక్క నాటే కార్యక్రమంలో పాల్గొని మొక్కను నాటిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్మన్ తుల ఉమ బిఆర్ఎస్ మహిళ నాయకులు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కో ఆర్డినేటర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కంకణాల ధశరథమ్మ విగ్రహం ఆవిష్కరించిన మాజీ మంత్రి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గొల్లపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి తల్లి కంకణాల ధశరథమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ధశరథమ్మ విగ్రహాన్ని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి వారు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధశరథమ్మ మృతి వారి కుటుంబానికి తీరనిలోటు అని వారు అన్నారు. వారి వెంట మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్, చింతపల్లి మాజీ జడ్పీటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ మల్లిఖార్జున్ రెడ్డి, కేతావత్ బిల్యానాయక్, వడత్య రమేష్ నాయక్, పల్లా ప్రవీణ్ రెడ్డి, దొంతం చంద్రశేఖర్ రెడ్డి, చింతపల్లి సుభాష్, పులిరాజ్ గౌడ్, వెంకటయ్య, ఆంజనేయులు, బి.నిరంజన్ గౌడ్, శిమర్ల శ్రీను, కే.యాదయ్య తదితరులు ఉన్నారు.

# ఆరు గ్యారంటీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

## తెలంగాణ రాష్ట్ర దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండు యాదయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీలతో ప్రజలను మరోసారి మోసగించే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని తెలంగాణ రాష్ట్ర దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దండు యాదయ్య ఆరోపించారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల్లో భాగంగా పింఛన్లు పెంచుతామని చెప్పి, రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఆచరణలో లేకపోవడం దారుణమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ఎలాగైనా కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు వారి అనుచరులను గెలిపించుకోవడం కోసం మరోసారి ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తుందనీ విమర్శించారు. పింఛన్లు 4000 పెంచామని బూటకం ప్రచారాలు చేస్తుండటం పట్ల మండిపడ్డారు. అటు రైతులను, ఇటు ప్రజలను మోసం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేయడం పట్ల ప్రజలు గ్రామాలలో ఆగ్రహంతో ఉన్నారని స్పష్టం చేశారు. ఎన్ని బూటకం ప్రచారాలు చేసిన కాంగ్రెస్ పార్టీకి ఓటమి తప్పదని జోస్యం చెప్పారు. ప్రజలు చాలా తెలివైన వారిని నిరంతరం ప్రజల్లో ఉండే నాయకులనే గెలిపిస్తారని అన్నారు. దళిత సంక్షేమ ఆధ్వర్యంలో త్వరలోనే గ్రామ గ్రామాన పర్యటించి మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై తిరుగుబాటుకు చేస్తూ ప్రజల్ని చైతన్య పరుస్తానని తెలిపారు. తాను మాత్రం నిరంతరం ప్రజల్లోనే ఉంటూ ప్రజల అభివృద్ధి కోసమే తన ఉద్యమం చేస్తానని స్పష్టం చేశారు. నా ప్రాణం ఉన్నంతవరకు ప్రజలను మోసగించే ప్రభుత్వం పైన ఉద్యమానికి సిద్ధమేనని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలను మానుకొని ఎన్నికల సమయం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించిన ఎమ్మెల్యే కుంభం





భువనగిరి ప్రతినిధి, మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో అందుబాటులో ఉండి భువనగిరి నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు స్థానిక ఎమ్మెల్యేను కలిసి వారి యొక్క సమస్యలను ఎమ్మెల్యేకు వివరించడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి ప్రజా సమస్యలను పరిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడుద్దని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు భువనగిరి నియోజకవర్గంలోని ప్రతి ఒక్క నిరుపేదలకు అందించడమే నా లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం

## పట్నంలో ప్రతి రోడ్డును చేయాల్సిన అవసరం ఉన్నది ఎమ్మెల్యే

భువనగిరి ప్రతినిధి, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో జగ్దేవ్ పూర్ చౌరస్తా నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు వెళ్లి రోడ్డు పనులను పరిశీలించి అనంతరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లా డుతూ ఈ రోడ్డుపై ప్రమా దాలు జరుగుతున్నాయని ఎక్కువ వర్షాలు పడి గుం తలు ఏర్పడి ప్రణాలు పోతు న్నాయని గత వారం రోజుల క్రితం అధికారులతో, భువన గిరి పుర ప్రముకులతో అన్ని పార్టీల నాయకులతో సమా వేశం నిర్వహించి దీనిపై ఒక నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్నారు. రోడ్డు వెంబడి ఆక్రమించి ఉన్న షాప్ లు తీసేయాలని, జీవనోపాది కోల్పోకుండా అంతకు ముందు నిర్మించి ఉన్న షాప్‌లు అలానే ఉంటాయన్నారు ప్రధానంగా ప్రమాదాలు, ట్రాఫిక్ జాం ఎక్కడైతే జరుగుతున్నాయో ఆ ప్రాంతం అంతా రోడ్డు విస్తరణ జరిగిందని కాంక్రీటింగ్, బీటీ వేయాల్సి ఉందని రోడ్డుకు ఇరువైపులా డ్రెయిన్, గ్రిల్స్, ఫుట్ పాత్ ఏర్పాటుచేసి ఇబ్బందులు కలగకుండా అధునాతనంగా చేస్తామని అన్నారు భువనగిరిని సుందరీకరణ చేస్తామని, పట్టణంలోని ప్రతీ రోడ్డును విస్తరణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో ఒరిజినల్ కలెక్టర్ భాస్కర్ రావు మున్సిపల్ కమిషనర్ రామలింగం మున్సిపల్ డిఈ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు నాయకులు బర్రె జాగీర్ పోత్నాక్ ప్రమోద్ కుమార్ పడిగెల ప్రదీప్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



